జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 పేజీలు : 14



2 లో..

## అనాధ శరణాలయానికి 5వేల ఆర్థిక సహాయం

# రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా
# 2,160 ఇండ్లను ఒకే చోట నిర్మాణం

మార్చి మొదటి వారంలో సీఎం చేతుల మీదిగా ప్రారంభోత్సవం
-పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
-ప్రతి బ్లాక్ ను తిరిగి పనుల పురోగతి పరిశీలన
-పెండింగ్  పనులను వేగవంతం చేయండి
-రాష్ట్ర పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి



2 లో..



## దత్తత విద్యార్థి భరత్ చంద్రకు ఇల్లు మంజూరు

: యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు దత్తత విద్యార్థి సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్ర చారి ఇంటి నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు భరత్ చంద్ర చారిని దత్తత తీసుకొని చదివిస్తున్నారు.

వార్త 2లో

## నల్గొండలో రోడ్ల పనుల
# పురోగతిపై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష

నిర్ణీత గడువులోగా అన్ని రోడ్లు పూర్తి కావాలని ఆదేశించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



వార్త 2లో



2

## సెప్టెంబర్‌కు ముక్త్యాల బ్రాంచి కెనాల్ పూర్తి - 45 వేల ఎకరాలకు సాగునీరు

మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచి కెనాల్ ఎత్తిపోతల పథకం పనులపై సమీక్ష
23 గ్రామాలకు సాగునీరు
మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి




## సమాజానికి రాబోయే తరాలను తయారు చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది

7 లో..

కేంద్ర సాంస్కృతిక శాఖ, పి ఎం.శ్రీ పాఠశాలల జాయింట్ సెక్రెటరీ, నోడల్ అధికారి కమలేష్ కుమార్ మిశ్రా

# అనాథ శరణాలయానికి 5వేల ఆర్థిక సహాయం

కోదాడ టౌన్,ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):

కోదాడ. పట్టణ పరిధిలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రానికి కాసాని భారతమ్మ -నాగయ్యల జ్ఞాపకార్థం మండల పరిధిలోని కూచిపూడి కి చెందిన సర్పంచ్ కాసాని సంధ్య వెంకటేశ్వర్లు 5000 రూపాయలను గురువారం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల కేంద్రంలోని పేద పిల్లలకు అన్నదానం నిర్వహించేందుకు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు తమకున్న దానిలో పేద ప్రజలను, అనాథలను ఆదుకునేందుకు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శెట్టి లక్ష్మయ్య, గంట లక్ష్మీనారాయణ, శెట్టి రామానాయుడు, శిరం శెట్టి ఉపేందర్, తరుణ్, రెడ్డబోయిన స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దత్తత విద్యార్థి భరత్ చంద్రకు ఇల్లు మంజూరు

ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన కలెక్టర్ హనుమంతరావు



సంస్థాన్ నారాయణపురం,

ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు దత్తత విద్యార్థి సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్ర చారి ఇంటి నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు భరత్ చంద్ర చారిని దత్తత తీసుకొని చదివిస్తున్నారు. గత సంవత్సర కాలంగా ప్రతినెల 5000 రూపాయల ఆర్థిక సహాయం, కిరాణా సామానులు ఉచితంగా అందజేస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన భరత్ చంద్ర కు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేశారు. ఆ ఇంటి నిర్మాణానికి గురువారం హనుమంతరావు భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచ్ పాలెం వీరేష్ గౌడ్ కలెక్టర్ హనుమంతరావును శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్‌కు ముక్త్యాల బ్రాంచి కెనాల్ పూర్తి - 45 వేల ఎకరాలకు సాగునీరు

చింతలపాలెం, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి): రూ.1642 కోట్ల వ్యయంతో 45 వేల ఎకరాలకు సాగునీరు అందించే మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచి కెనాల్ ఎత్తిపోతల పథకం పనులను గురువారం రాష్ట్ర ఆహార పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు. అనంతరం ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా మూడు మండలాల్లోని 23 గ్రామాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. మట్టపల్లి మండలంలోని 9 గ్రామాలు, చింతలపాలెం మండలంలోని 5 గ్రామాలు, మేళ్లచెరువు మండలంలోని 9 గ్రామాలు ఈ పథకం పరిధిలోకి వస్తాయని వివరించారు. 16 మెగావాట్ల సామర్థ్యంతో నాలుగు పంపు సెట్ల ద్వారా 160 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తి సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి 198 ఎకరాల భూసేకరణ చేపట్టి రైతులకు రూ.53 కోట్ల పరిహారం చెల్లించినట్లు తెలిపారు. వచ్చే సెప్టెంబర్ నాటికి పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల ఎస్ఈ నాగభూషణం, పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 2,160 ఇండ్లను ఒకే చోట నిర్మాణం

**మార్చి మొదటి వారంలో సీఎం చేతుల మీదిగా ప్రారంభోత్సవం**

**-పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**

**-ప్రతి బ్లాక్ ను తిరిగి పనుల పురోగతి పరిశీలన**

**-పెండింగ్ పనులను వేగవంతం చేయండి**

**-రాష్ట్ర పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హుజూర్ నగర్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి )

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి, రూ.22,500 కోట్ల బడ్జెట్ తో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టామని మార్చి మొదటి వారంలో సీఎం చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరుగుతుందనిరాష్ట్ర పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద గల 110 ఎకరాలలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల ప్లాట్ల



పెండింగ్ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ప్రతి బ్లాకు కాలినడకన తిరుగుతూ అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఎలక్ట్రిసిటీ, మొక్కలు నాటడం, వైట్ వాష్ పనులను పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాడు గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హుజూర్నగర్ నియోజకవర్గంలో నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లుల్లో పనిచేసే వారికి ఆశ్రయం కల్పించాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ భూములను మార్కెట్ రేటుకి కొనుగోలు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని కానీ రాష్ట్ర విభజన తర్వాత ఆనాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేసి డంపింగ్ యార్డ్ మాదిరిగా మార్చిందని మండిపడ్డారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14 సంవత్సరాల నా పట్టుదల , కృషి ఆకాంక్షలతో తిరిగి పనులను ప్రారంభించి ప్రాజెక్టును పూర్తిచేసి పేద ప్రజలకు అందించడం నా చిరకాల స్వప్నం నెరవేరుతుందన్నారు. దీనిని నా అదృష్టంగా భావిస్తున్నానని, 1 ప్లాట్ కు రూ. 6 లక్షలు ఖర్చు చేయడం



జరిగిందని, భూమి ప్లాట్ తో కలిపి 10 పది లక్షల ఖర్చు అవుతుందని ఒక్క ఫ్లాట్ విస్తీర్ణం 325 స్క్వేర్ ఫీట్ ఉంటుందని వివరించారు. రూ.75 కోట్లతో అంతర్గత రోడ్లు, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ కొరకు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు, అవసరమైతే రాత్రి, పగలు కూడ ఎక్కువ పనివారిని పెట్టి మార్చి మొదటి వారం కల్లా పెండింగ్ పనులు పూర్తి చేయడం జరుగుతుందని, వెల్లడించారు. మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మొదటి విడతలో హుజూర్నగర్ లోకల్ లో ఇండ్లు లేని వారికి, నిరుపేదలు, తెల్ల రేషన్ కార్డు కలిగిన 1000 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. రెండవ విడతలో హుజూర్నగర్ నియోజకవర్గంలోని పేదలకు అందించడం జరుగుతుందని ఎంపిక ప్రక్రియలో ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో తాసిల్దార్ లు పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపిక విషయంలో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో ఎస్పీ కె నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, అగ్రికల్చర్ పిడి నాగయ్య, ఇతర జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో రోడ్ల పనుల పురోగతి పై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష

**నిర్ణీత గడువులోగా అన్ని రోడ్లు పూర్తి కావాలని ఆదేశించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):

నల్గొండ జిల్లాలో జరుగుతున్న రహదారులు మరియు వంతెనల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయం "ఇందిరాభవన్"లో ఆర్ & బీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధారం, అప్పాజిపేట, బ్రాహ్మణవెల్లంల రహదారి పనుల పురోగతిని పరిశీలించి, రెండు నెలల్లోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. సోమనవాగుపై నిర్మాణంలో ఉన్న పగిడిమర్రి వంతెన పనులను మూడు నెలల్లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. కనగల్ జంక్షన్ నుంచి కనగల్ గ్రామం వరకు నాలుగు లేన్ల రహదారి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. కనగల్ -- తిమ్మన్నగూడెం రహదారి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మామిడాల, గోదోరిగూడెం, ఎల్లమ్మగూడెం గ్రామాల రహదారి పనులపై కూడా సమీక్ష జరిపి, మామిడాలలో సీసీ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని స్పష్టంగా పేర్కొన్నారు. నార్కెట్పల్లి--మంద్ర రహదారి పనులను వెంటనే ప్రారంభించాలంటూ సంబంధిత కాంట్రాక్టర్‌కు కఠిన ఆదేశాలు జారీ చేశారు. వైటీపీఎస్ రహదారి పనుల పురోగతిని నల్గొండ సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో కలిసి మంత్రి సమీక్షించారు. జిల్లాలో రహదారి అనుసంధానం మెరుగుపడితేనే అభివృద్ధి సాధ్యమని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. నిర్ణయించిన గడువుల్లో పనులు పూర్తికాకపోతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో అశోక్ రెడ్డి,ఆర్అండ్బీ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు ప్రారంభం





నడిగూడెం, ఫిబ్రవరి 26 ,ప్రజా జ్యోతి

గ్రామాల్లో మహిళలను ఆర్థికంగా ఎదుగుదలకు మహిళా సంఘ బంధాలు బలోపేతం చేస్తాయని సర్పంచ్ మారోజు పార్వతమ్మ వెంకటాచారి అన్నారు. గురువారం మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో వివో బిల్డింగ్ 10 లక్షల వ్యయంతో (పొదుపు మహిళా బృంద సమావేశ మందిరం)నకు తో గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మ వెంకటాచారి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తుందని తెలిపారు. గ్రామంలో ఉన్న మహిళా సంఘాల బలోపేతం కొరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏ.ఈ.లావణ్య, వెలుగు సిసి మహేష్,పంచాయతీ కార్యదర్శి అన్వర్, గ్రామ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, రాణబోతు శోభ, జానీ భాష, పుల్లయ్య, విజయ్, కరివిరాల గ్రామ సంఘ బంధం అధ్యక్షురాలు రణబోతు పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ ఉష, గ్రామ ప్రజలు పాతకోట్ల రవి, మిడిదొడ్డి శీను, సురేందర్ రెడ్డి, జానీ బేగం, మంగమ్మ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుడు అరెస్ట్

### రూ.50 వేల నగదు స్వాధీనం



కొండమల్లేపల్లి,ఫిబ్రవరి 26,(ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలో చోటుచేసుకున్న నగదు దొంగతనం కేసును కొండమల్లేపల్లి పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.50 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జనవరి నెల 12వ తేదీన రాత్రి సమయంలో వాసవి బజార్ ప్రాంతంలో నగదు దొంగతనం జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు చేయడంతో క్రైమ్ నం.15/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్లు 331(4), 305(ఖ) ప్రకారం కేసు నమోదు చేశారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే ఎస్ఐ ఎ. రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, సీసీ కెమెరా దృశ్యాలు మరియు ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించారు. అనుమానితుడి కదలికలను గుర్తించి గురువారం ఉదయం కొండమల్లేపల్లి సెంటర్ వద్ద ఎస్కే బాబా (25),ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు.అతని వద్ద నుంచి రూ.50 వేల నగదు స్వాధీనం చేసుకోగా, మిగిలిన మొత్తం ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.కేసును వేగంగా ఛేదించిన ఎస్ఐ ఎ. రమేష్, సిబ్బంది వీ. హేమునాయక్, జి. భాస్కర్‌లను ఉన్నతాధికారులు అభినందించారు. స్థానికులు కూడా పోలీసుల చాకచక్యాన్ని ప్రశంసించారు.

# గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

### మహిళా భవన నిర్మాణానికి సర్పంచ్ మధు శంకుస్థాపన

ఆలేరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శారాజిపేట గ్రామంలో మహిళల కోసం నూతన భవన నిర్మాణ పనులకు గురువారం గ్రామ సర్పంచ్ కంతి మధు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి మంజూరైన పది లక్షలతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. మహిళల అభివృద్ధి సమావేశాలు శిక్షణ కార్యక్రమాల నిర్వాహనకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామ ప్రజల సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ భవన నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీధర్, వార్డు సభ్యులు కంతి బాలరాజు, బిక్షపతి, నాగరాజు, శ్రీనివాస్ ,ప్రశాంత్ ,సునీత ,నిరోషా ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు ,మాజీ సర్పంచ్ పర్వతాలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘ భవనం శంకు స్థాపన చేసిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,ఫిబ్రవరి 26

(ప్రజాజ్యోతి)భువనగిరి మండలం,బిఎన్ తిమ్మాపురం పునరావాసం,నూతన గ్రామంలో,భువనగిరి నియోజకవర్గం,ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన మహాత్మాగాంధీ ఎన్ ఆర్ ఈ జి ఎస్,నిధుల క్రింద మంజూరైన నూతన మహిళా సంఘం భవనాన్ని బిఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారం తో గ్రామానికి సరిపడ నిధులు సాధించి,గ్రామాన్ని అన్ని హంగులతో సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్యామ్,ఉప సర్పంచ్ పిన్నం శ్రీశైలం,వార్డు సభ్యులు జిన్న నర్సింహ,తోటకూరి రమేష్ జూపల్లి లావణ్య,జిన్న రాము కవిత,పిన్నం హంసమ్మ, మహిళా సంగం అధ్యక్షురాలు ఉడుత కవిత,కుసుమ సరిత, జిన్న మల్లేష్,ఫీల్డ్ అసిస్టెంట్ నకిరేకంటి సుధాకర్, నల్లమస జహంగీర్,జిన్న శ్రీశైలం, నకిరేకంటి రాము,మహిళా సంగం సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# వీధి వ్యాపారులకు అండగా స్వనిధి రుణాలు...

### - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా,ఫిబ్రవరి26(ప్రజా జ్యోతి)

వీధీ వ్యాపారులకు ఆర్థిక భరోసా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం స్వనిధి రుణాలు అర్హులైన పట్టణ పేదరిక వీధి వ్యాపారులకు అందేలా చూడాలని మెప్మా అధికారులకు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి సూచించారు. గురువారం హాలియా పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పట్టణంలోని స్వయం సహాయక సంఘాలు వీధి వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం స్వనిధి రుణాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడుకి అందేలా మెప్మా సిబ్బంది చర్యలు చేపట్టాలని సూచించారు.వీధి వ్యాపారుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు అధికారుల సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఇప్పటికే స్వనిధి రుణాలు పొందిన లబ్ధిదారులు సకాలంలో రుణాలు చెల్లించినట్లయితే అధిక మొత్తంలో రుణాలు పొందేందుకు అవకాశం కలుగుతుందని ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.పట్టణంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులను గుర్తించి వారికి వివిధ రంగాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,డీఎంసీ శివాజీ, పద్మ,రిసోర్స్ పర్సన్స్,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి 1 రోజు జైలు శిక్ష మరియు 2000 రూపాయలు జరిమానా

**ఐదుగురికి (05) జరిమానా**

**కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**

మద్యం సేవించి వాహనాలు నడపరాదని కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి హెచ్చరించినారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, నరసింహ, ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలోని పలు ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ లిఆరుగురు (06) పట్టుబడినట్లు ఎస్సై అంజిరెడ్డి తెలిపారు. పట్టుబడిన వారిని ఈరోజు 26-02-2026 నాడు కోర్టులో హాజరు పరచగా కోదాడలిద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీ సిహెచ్. సత్యనారాయణలి ఒక్కరికి ఒక రోజు జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా, అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా ఐదుగురికి (05) కలిపి రూ.10,000/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన బోట్ల సంపత్




**ఆలేరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ గా బీజేపీ పార్టీ నుండి గెలిచిన బోట్ల సంపత్ గురువారం ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సంపత్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మాట్లాడుతూ... తనను గెలిపించిన నా వార్డు ప్రజలకు పేరు పేరున ధన్యవాదాలు తెలుపున్నానని, వార్డు అభివృద్ధి కోసం అహర్నిషలు కష్టపడి పనిచేస్తానని, నా గెలుపు కు సహకరించిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి గుట్ట కొబ్బరికాయల విక్రయం రూ.5,60,000





**నిడమానూరు,ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి లింగమంతుల స్వామి గుట్ట సన్నిధిలో గురువారం ఉదయం కొబ్బరికాయల విక్రయం ,మిఠాయి విక్రయం పాట,కొబ్బరి చిప్పలు సేకరణ,బొంగులు, పుట్నాలు విక్రయాలకు బహిరంగ వేలం ఎర్రబెల్లి గుట్ట వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ మాట్లాడుతూ మార్చి 7-10 తేదీలలో నిర్వహించే మాణిక్యాలదేవి - లింగమంతుల స్వామి (ఎర్రబెల్లి గుట్ట) జాతర జరుగనున్నది. ఈ జాతర సందర్భంగా కొబ్బరికాయలు విక్రయం రూ.5,60,000 లకు పుట్టా ఆంజనేయులు జనగాం జిల్లా పాలకుర్తి దక్కించుకున్నాడు. మిఠాయి విక్రయం పాట రూ.2,35,000లకు శ్రీనివాస చారి దక్కించుకున్నారు. బొంగులు, పుట్నాలు విక్రయాల కోసం బండారు అరుణ్ రూ.1,00,000లకు దక్కించుకున్నాడు. అదేవిధంగా కొబ్బరి చిప్పలు సేకరణ నాగేశ్వర్ రావు రూ.60,000 లకు దక్కించుకున్నారు. అనంతరం ఆలయ లింగమంతుల స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ మన్నెం వెంకన్న ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు . ఈ వేలం పాటలో సర్పంచ్ ఐతగోనిమధు,ఉప సర్పంచ్ కందుకూరి నవీన్,మాజీ ఎంపిటిసి మొల్క శ్రీనివాస్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్ ,సత్యపాల్, గుండె బోయిన రాజు, నాగరాజు, మధు, తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు చెల్లించడంలో ఆలస్యం చేస్తే అదనపు భారం- కమిషనర్ కె. అంజన్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి)**

మున్సిపల్ కార్యాలయంలో ఇంటి, నీటి పన్నులు మరియు ట్రేడ్ లైసెన్స్ వసూళ్లపై కమిషనర్ కె. అంజన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మార్చి 31లోపు 100శాతం లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. పన్నులు ఈ నెల 28లోపు చెల్లించాలని, మార్చి 1 నుంచి 2శాతం అదనపు వడ్డీ విధించబడుతుందని కమిషనర్ కె. అంజన్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్లు పి. ఆదిత్య, పి. రాజేశ్, వార్డు అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యాన శాఖ తరపున అమలు చేస్తున్న పథకాలు వినియోగించుకోవాలి

## పట్టు పరిశ్రమ శాఖ అధికారి మాధవి, డీఈవో వెంకటరమణారెడ్డి

**ఆలేరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

ఆయిల్ ఫామ్ సాగు మరియు ఉద్యాన శాఖ తరపున అమలు చేస్తున్న పథకాలు వాటి వివరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి మాధవి, డీఈవో వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో భేథీ అంజిరెడ్డి మామిడి తోటలో యజమాన్యం పై మరి ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ మామిడిలో పూత పిందే దశలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చీడపీడల యజమానియా పద్ధతులను మరియు ఫ్రూట్ కవర్ల వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా ఆయిల్ పేట్ డిస్టిక్ మేనేజర్ శంకర్, శాస్త్రవేత్త హరికాంతు, ఉద్యాన అధికారులు స్రవంతి, స్నేహిత, కవిత, శ్రీనివాస్, స్వర్ణలత సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.




## కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సంపత్ కి కృతజ్ఞతలు తెలియజేసిన శంకర్

ఆలేరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన బోట్ల సంపత్ కి బిజెవైఎం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు కంతుల శంకర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఆలేరులో సంపత్ గారు సంఘమిత్ర సేవ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశారని, అన్ని వర్గాల ప్రజలకు ఏదో ఒక రకంగా సహాయం చేస్తూనే ఉండేవాడని ఆయన చేసిన మంచి పనులను ప్రజలు గుర్తించి కౌన్సిలర్ గా గెలిపించారని అన్నారు.



## మద్యం మత్తులో వ్యక్తిపై దాడి

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన షేక్ కరీం తన బంధువునల్గొండ నుండి నార్కట్పల్లి ఫ్లైఓవర్ సమీపంలోకి రాగానే షేక్ కరీం కు ఫోన్ చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా కోడిని తీసుకుపో అని తెలుపగా అతనిపై రాత్రి ఒంటిగంట సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తప్ప తాగి కరీమును గాయపరచడంతో వెంటనే పోలీసులకు సమాచారం తెలిపారు. దీనిపై పోలీసులు మీడియాకు తెలపకపోవడం మర్మమేమిటో..



## గవ్వల యాదగిరి కుటుంబానికి బియ్యం అందజేత



ఆలేరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన గవ్వల యాదగిరి ఇటీవల మరణించగా గురువారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, సర్పంచ్ జనగాం సుధారాణి, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచ్ శంకరయ్య, అధ్యక్షురాలు దీపా వార్డ్ మెంబర్ బిక్షపతి, సురేష్, మల్లేష్, కర్ణాకర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ పిలుపుతో 24 గంటల వైద్య సదుపాయం

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి)

పురపాలక కేంద్రంలో ప్రైవేట్ ప్రాథమిక చికిత్స కేంద్రాలు నిర్వహిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లు గురువారం మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసి, ఆయన విజయం సందర్భంగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రైవేట్ డాక్టర్లు సహకరించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటు, ప్రమాదాలు వంటి సందర్భాల్లో రోగులకు తక్షణ సేవలు అందించడం ద్వారా ప్రాణాలు కాపాడే బాధ్యత వైద్యులపై ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం రాత్రి 10 గంటల వరకే డాక్టర్లు అందుబాటులో ఉండటం వల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని 24 గంటల సేవలు అందించాలన్నారు. చైర్మన్ అభ్యర్థనకు స్పందించిన డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండేందుకు అంగీకరించి తమ ఫోన్ నంబర్లను అందజేశారు. పట్టణ ప్రజలకు నిరంతర వైద్య సదుపాయం కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# కనుముక్కులలో లక్ష పుష్పాలతో “వెంకన్నకు మహాభిషేకం”

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):

మండలంలోని కనుముక్కుల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 23వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయకర్తలు కోట మల్లారెడ్డి, పుష్పలత ఆధ్వర్యంలో హోమం, బలిహరణం, లక్ష పుష్పార్చన, విశేష ఆరగింపు, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. లక్ష పుష్పార్చనలో స్వామివారిని వివిధ రకాల సువాసన పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు గట్టు పాండురంగారెడ్డి, ఉపాధ్యక్షులు కోట అజిత్ రెడ్డి, గౌరవ సలహాదారు భోగ చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నూకల లింగస్వామి యాదవ్, సభ్యులు రంగ మధు గుప్తా, కోట భూపాల్ రెడ్డి, కోట సత్తిరెడ్డి, కట్కూరి శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల చారి, కోట మధుమోహన్ రెడ్డి, కోట రంగారెడ్డి, మంచాల నవీన్, మేకల తిరుమలేష్ యాదవ్, సిరిపంగి రాములు, పట్నం పారిజాత, కర్నాటి భార్గవి, దారెడ్డి ఐశ్వర్య, చుక్క మంజుల, ఆవుల మాధవి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కుర్చీ వేసుకొని పని చేస్తా అన్నమాట ఎటు పోయింది

బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్

ఆలేరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి



గత బిఆర్ఎస్ ప్రభుత్వం అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం పనులు 80 శాతం పూర్తి చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ పనిచేయలేదని ఆరోపిస్తూ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 80 రోజుల్లో అండర్పాస్ బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని చెప్పి ఇంతవరకు చెయ్యకపోవడం బాధాకరమని మరి అతనికి కూర్చోనీ పని చేపించడానికి కుర్చీ దొరకలేదా అని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం అనంతరం ధర్నా నిర్వహించి అనంతరం మాట్లాడుతూ ఆలేరు అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉందా అన్నారు. రెండు కోట్ల రూపాయలతో గత ఎమ్మెల్యే సమీకృత మార్కెటు ప్రారంభించినప్పటికీ ఇంతవరకు మార్కెట్ ఎట్లా ఉందో చూడడం మర్చిపోయారన్నారు. ఆలేరులో కోటి రూపాయలతో క్యాంప్ కార్యాలయం నిర్మిస్తే ఇంతవరకు క్యాంప్ ఆఫీస్ కు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకున్న దాఖలాలు లేవని ఎదవ చేశారు. ఆలేరు మున్సిపాలిటీలో ధనం మద్యం పుష్కలంగా పెట్టి గెలిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఆలేరులో డబ్బుతో ఓట్లను కొన్నావు తప్ప ఏ వార్డులో నువ్వు పని చేసావా చూపిస్తావా చర్చకు సిద్ధమా అన్నారు. అండర్పాస్ పనులు పూర్తి చేయకుంటే నిన్ను ఆలేరు రాకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొమ్మాల మౌనిక హరీష్, యాట శివ, బీజాని కళ్యాణి మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కుండే సంపత్, బాలస్వామి, కవిత, విజయలక్ష్మి, ఇందిరా, మాదాన్ని ఫిలిప్స్, నాగరాజు, పద్మ, తదితరులు పాల్గొన్నారు

# 10 నెలలుగా జీతాలు లేక పస్తులు ఉంటున్న 104 ఉద్యోగుల కుటుంబాలు

### 104 సేవలకు ప్రభుత్వం మంగళం

### జీతాలు అందక ఇబ్బంది పడుతున్న 104 సిబ్బంది కుటుంబాలు

దేవరకొండ, ఫిబ్రవరి 26: (ప్రజా జ్యోతి )

నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన 10 4 సేవలను అప్పటి ప్రభుత్వం పురుడు పోసింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 104 వాహనాలు మరుగున పడిపోయాయి, అందులో పని చేస్తున్న ఉద్యోగులకు 10 నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు,దాదాపు రెండు నెలల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతూ తమ సమస్యలను ప్రిన్సిపాల్ సెక్రెటరీ విన్నవంచుకున్న లాభం లేదని తెలంగాణ 104 రాష్ట్ర ఐఎన్టియుసి విభాగం అధ్యక్షులు ఎంఎ హాది తన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ పది నెలల నుండి జీతాలు లేక కుటుంబ పోషణ నోచుకోని విధంగా మరోపక్క పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేని పరిస్థితి వారికి ఎగ్జామ్స్ ఉన్న స్కూలు యజమాన్యం ససేమిరా అంటున్నారు, ఫీజులు కట్టకుంటే పిల్లలను పరీక్షలు రాయనిస్తారో లేదో అని వనస్థాపంతో 104 ఉద్యోగుల కుటుంబ సభ్యులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు, ఇట్టి విషయమై ఎన్నోసార్లు అధికార చుట్టూ తిరుగుతూ ప్రాధేయపడుతున్న గాని మా చేతిలో ఏమీ లేదు పైనుండి బడ్జెట్ రిలీజ్ అయితేనే ఇస్తామని అధికారులు చెబుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 104 సిబ్బందిపై కనికరించి జీతాలు చెల్లించి తమను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



# కార్యకర్త అధైర్య పడకుండా పనిచేయాలి

## మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**ఆలేరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**



బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడకుండా పనిచేయాలని వచ్చే ఎన్నికలలో కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి స్పష్టం గా చెప్పారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో పార్టీ కౌన్సిలర్లకు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన సభ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఆలేరులో సామాన్యుడు ఎన్నికలలో పోటీ చేయడానికి లేదన్నారు. ఉదాహరణకు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ డబ్బులు వర్షం కురిపించిందన్నారు. అధికార పార్టీ డబ్బులు ఉన్న పార్టీ అందుకే ఏడు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ గెలిచారన్నారు. నైతికంగా బిఆర్ఎస్ పార్టీ గెలుపొందింది అన్నారు. స్వల్ప ఓట్లతో మూడు కౌన్సిలర్లను పోగొట్టుకోవడం బాధాకరమన్నారు. అవి వచ్చినట్టు ఉంటే ఆలేరు మున్సిపాలిటీ పీఠం బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు లో 6000 ఓట్ల ఆదిత్యంలో ఉండగా ఇప్పుడు కేవలం 1500 ఓట్లు అధికంలో ఉన్నాయన్నారు. అంటే కాంగ్రెస్ పార్టీ గ్రాఫు పడిపోయిందన్నారు. కార్యకర్తలు అధర్య పడకుండా పనిచేయాలన్నారు. ఓడిపోయిన వార్డులో కార్యకర్తలు గెలిచిన ముగ్గురు అభ్యర్థులతో పని చేయించాలన్నారు. గెలిచిన ముగ్గురు అభ్యర్థులు విద్యావంతులు అని గుర్తు చేశారు. ఏదిఏమైనా ఆలేరులో వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, కుండే సంపత్,కౌన్సిలర్లు మౌనిక హరీష్, శివ, కళ్యాణి మధు, మాజీ చైర్మన్ శంకరయ్య, వైస్ చైర్మన్ మోరుగాడి మాధవి వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు మాదాన్ని ఫిలిప్స్, కొలుపుల హరినాథ్, నాగరాజు, శ్రీనివాస్, కవిత, అంజన్ కుమార్, సంతోష్, సుజాత, పద్మ, తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**రామన్నపేట,ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)**



యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ భాను చిబ్ అక్రమ అరెస్టు నిర్వహిస్తూ రామన్నపేట పట్టణ కేంద్రంలోనీ సుభాష్ సెంటర్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అంతకుముందు రామన్నపేట యువజన మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నల్లగొండ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, నకిరేకల్ యోజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగు రఘుమా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ జాల మణికంఠ, నకిరేకల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ముజాహిద్, నార్కెట్పల్లి మండల అధ్యక్షుడు జిల్లా పృథ్వీరాజ్, రామన్నపేట మాజీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి, రామన్నపేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కల్లూరి శివ, కేస సాయి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల జలంధర్, యువజన కాంగ్రెస్ నాయకులు రుద్రాల విక్కి, వేణు, మొహమ్మద్ జానీ, అంబాల అశోక్, గండికోట ప్రతాప్, సుర్వి నవీన్, సుర్వి మచ్చగిరి, పల్లెర్ల రవీందర్ రెడ్డి, శరత్, శ్రీమాన్, శేఖర్, తండా వెంకటేష్, కల్లూరి మహేష్, వీరమల్ల పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ అభివృద్ధికి కృషి

### -14వ వార్డులో డ్రైనేజీ మురుగునీరు చెత్త తొలగింపు

హుజూర్ నగర్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):

వార్డ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని 14 వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబూరావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో డ్రైనేజీ మురుగు నీటిని, చెత్తను తొలగించినట్లు తెలిపారు. వార్డులో ఏ సమస్య ఉన్న వెంటనే తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో కోలపుడి మమత, కళ్యాణ్, అలవాల ఉపేందర్, రేపాకుల రామకృష్ణ, రాతికింది వీరబాబు, రాధా, రవళి, మాధవి, దుంపల రమేష్, చింతమల్ల సంతోషం, ప్రసాద్, లింగం రవి, వనపట్ల మారతమ్మ, బాలస్వామి, కొండలు, ప్రశాంత్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం

కోదాడ టౌన్,ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి):



కోదాడ, : పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పట్టణ బస్టాండ్ ఆవరణలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు వాహనదారులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# బిజెపి, బీఆర్ఎస్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం




**ఆలేరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ ఎన్నికలు ఇటీవల నిర్వహించగా గెలుపొందిన బిజెపి బీఆర్ఎస్ కౌన్సిలర్లు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తామన్నారు. తమ గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్క ఓటర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం ప్రమాణస్వీకారం చేసిన వారి కి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జగన్మోహన్, ఒకటో వార్డు కౌన్సిలర్ కొమ్మాల మౌనిక హరీష్, మూడో వార్డు కౌన్సిలర్ యాట శివ, నాలుగో వార్డ్ కౌన్సిలర్ బీజాని కళ్యాణి మధు, ఐదవ వార్డు కౌన్సిలర్ పాసికంటి సంపత్, 8వ వార్డు కౌన్సిలర్ బొట్ల సంపత్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత: ఎస్ఐ క్రాంతికుమార్



**తుంగతుర్తి, ఫిబ్రవరి 26,(ప్రజా జ్యోతి):**

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ప్రయాణ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విజయ్ కుమార్, మహేష్, నాగరాజు, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ఆలేరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లాలో పసికందు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రజక సంఘం నాయకులతో పాటు వివిధ కుల సంఘాల ప్రతినిధులు గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పసిబిడ్డ మరణించిన ఘటన అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఘటన జరిగినప్పటికీ పోలీసులు సమగ్రంగా విచారణ చేయడం లేదని ఆరోపించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటే నిందితులను వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. 2 కోట్ల నష్టపరిహారం ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

# హాలియా పట్టణ పారిశుధ్యమే లక్ష్యం



హాలియా,ఫిబ్రవరి26(ప్రజా జ్యోతి)

హలియ పట్టణంలో పారిశుధ్య సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని మున్సిపల్ చైర్పర్సన్ చింతల చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి లు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్యంలో భాగంగా హాలియా మున్సిపాలిటీలో ప్రధాన రహదారుల వెంబడి నిర్మాణాలు వ్యర్ధాలు రోడ్ల వెంబడి వేయకుండా ఉండాలని యజమానులకు తెలియజేశారు అలాగే వివిధ వార్డులను సందర్శించి పరిసరాలు, పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు ముఖ్యపాత్ర పోషించాలని కోరారు అదేవిధంగా పారిశుద్ధ్య సిబ్బంది భాగం కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ చింతల చంద్రారెడ్డి మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పసిపాప హత్యపై ఆగ్రహావేశం -- దోషులకు కఠిన శిక్ష విధించాలంటూ రజక సహకార సంఘం డిమాండ్

ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి)

నాగర్ కర్నూలు జిల్లా లోని కుమ్మెర గ్రామంలో జరిగిన దారుణ ఘటనపై రజక సహకార సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండు నెలల పసిపాప బేబీ మౌనికను కాలితో తన్ని హత్య చేసిన ఘటనపై దోషులను కఠినంగా శిక్షించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రజక సహకార సంఘం భవనంలో గురువారం నిర్వహించిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి మురళీకృష్ణ మాట్లాడుతూ, ఈ ఘటనకు బాధ్యులైన గ్రామ సర్పంచ్‌తో పాటు సంబంధిత వ్యక్తులపై హత్య కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రజక సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి బుచ్చయ్య మాట్లాడుతూ, పసిపాప మృతికి కారకులైన వారు ఏ పార్టీకి చెందిన వారైనా సరే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని హత్య నేరం కింద కేసులు



నమోదు చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పైల్ల ప్రశాంత్, మాజీ అధ్యక్షుడు వెలమకన్నె సత్యనారాయణ, జిల్లా సలహాదారు ఎలిమినేటి నగేష్, సీనియర్ నాయకులు ఎలిమినేటి ఎలంధర్, స్వామి, వెంకటేష్, శ్రీను, యాదయ్య, శంకరయ్య, కనకయ్య, కిష్టయ్య, మచ్చ గిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి రాబోయే తరాలను తయారు చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది

## కేంద్ర సాంస్కృతిక శాఖ, పి ఎం.శ్రీ పాఠశాలల జాయింట్ సెక్రెటరీ, నోడల్ అధికారి కమలేష్ కుమార్ మిశ్రా

నల్గొండ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):

సమాజానికి రాబోయే తరాలను తయారు చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కేంద్ర సాంస్కృతిక శాఖ, పి ఎం. శ్రీ పాఠశాలల జాయింట్ సెక్రెటరీ, నోడల్ అధికారి కమలేష్ కుమార్ మిశ్రా అన్నారు. జిల్లాలో పీఎం శ్రీ పాఠశాలల అధ్యయనం నిమిత్తం రెండు రోజుల నల్గొండ జిల్లా పర్యటన నిమిత్తం జిల్లాకు వచ్చిన జాయింట్ సెక్రటరీ కమలేష్ కుమార్ మిశ్రాకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పూల మొక్క



అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పి ఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపల్స్ తో నిర్వహించిన సమీక్ష సందర్భంగా కమలేష్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ సమాజంలో గురువులకు ఉన్నంత గౌరవ, మర్యాదలు మరెవరికి లేవని, అయితే అదే సమయంలో భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందని అన్నారు. అందువల్ల టీచర్లందరూ రాబోయే తరాలను తీర్చిదిద్దడం పైనే ఆలోచన చేయాలని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో పిఎం శ్రీ పాఠశాలల ద్వారా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా అభ్యసనను సరైన పద్ధతిలో విద్యార్థులకు చేరవేయడం, ఎల్లప్పుడు విద్యార్థులు అప్ డేట్



గా ఉండేలా చూడడం, అవకాశాలను అందిపుచ్చుకుని 21వ శతాబ్దానికి తగ్గట్టుగా వారిని తీర్చిదిద్దడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన మౌలిక సదుపాయాలు, నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పి ఎం శ్రీ పాఠశాలలకు ఇస్తున్న కంప్యూటర్లు, టింకరింగ్ ల్యాబ్స్ వంటి అన్ని సదుపాయాలను విద్యార్థులు ప్రత్యక్షంగా వినియోగించుకునేలా చూడాలని, ముందుగా పీఎం శ్రీ పాఠశాలల్లో పనిచేసే ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు అందరూ కంప్యూటర్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కంప్యూటర్లో కనీస సామర్థ్యాలు తెలిసి ఉండాలి అన్నారు. యోగ హ్యాండీక్రాఫ్ట్స్ తదితర వాటిపై దృష్టి సారించాలని, ప్రముఖ వ్యక్తుల చరిత్రలను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిలో చైతన్యం నింపాలని, విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పిఎం శ్రీ పాఠశాలల కింద మంజూరైన నిధులతో అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబులు, వాననీటి నిలువ కట్టడాలు, సైన్స్ ల్యాబులు, టాయిలెట్ బ్లాక్ ల వంటివి చేపడుతున్నామని, జిల్లాకు మొత్తం 98 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 20 పూర్తి చేయడం జరిగిందని, తక్కినవి కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, పి ఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, టీచర్లు విద్యార్థులకు మెరుగైన గుణాత్మక విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అంతకుముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో ఉన్న 43 పిఎం శ్రీ పాఠశాలల్లో చేపట్టిన కార్యక్రమాలు, ఫలితాలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా యంత్రాంగం జాయింట్ సెక్రెటరీ కి తెలియజేసింది. రాష్ట్ర విద్యాశాఖ ప్రతినిధి ఉషారాణి, డీఈఓ బిక్షపతి, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, పి ఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపల్స్ ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నూతన "ఇందిరమ్మ ఇళ్ళ" ప్రారంభం

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి)

మున్సిపాలిటీలోని 6వ వార్డులో ఆరోవార్డులో ఎదనోజు పద్మజ ప్రభాకర్ చారి, 13వ వార్డులో వేముల వాసుదేవ్ నిర్మించిన కొత్త "ఇందిరమ్మ ఇల్లు" ను మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గృహ పథకాల ద్వారా ఇళ్ల కల సాకారం అవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, కౌన్సిలర్ సురేపల్లి రాధికా రమేష్, రావుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు గ్యాస్ పంపిణీ

## ఉజ్వల యోజన గ్యాస్ పథకం సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్... ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):

ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ పథకమును లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ ఆంజనేయ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో 13 మంది ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నవీల ఉపేందర్ మహేష్ సురేష్ వినియోగదారులు అశోక్ యాదవ్ బల్క సైదులు పొట్ట పెంజర శ్రీకాంత్ నకిరకంటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు



# కుమ్మర్ల స్థలమును ఆక్రమిస్తున వారిపై తహశీల్దార్ కు ఫిర్యాదు

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి): పట్టణ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న భూమి సర్వే నంబర్ 59 లోని గల ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం అన్ని కులాల కమ్యూనిటీ హాల్స్ కొరకు, గుళ్ళ కొరకు కేటాయించినది. అదేవిధంగా మూడు సంవత్సరముల క్రితం నార్కట్ పల్లి మండల కుమ్మర కులానికి కూడా కమ్యూనిటీ హాల్ కొరకు శ్రీ అయ్యప్ప గుడి వెనుక ఉన్న స్థలమును కేటాయించినారు. దానిలో మండలంలోని కుమ్మర్లు కమ్యూనిటీ హాల్ నిర్మించుకునే ప్రయత్నం చేయగానే,అయ్యప్ప గుడి ఛైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు ఆ స్థలమును మూడు దిక్కుల ఉన్న స్థలమును ఆక్రమించినారని. ఇప్పుడు గుడి వెనుక ఉన్న స్థలము కుమ్మర్లకు కేటాయించినది కూడా ఆక్రమిస్తున్నారన్ని . ఈ విషయం గురించి సమగ్ర దర్యాప్తు చేయించాలని స్థానిక తహశీల్దార్ కి గురువారం ఫిర్యాదు చేసినట్లు కుమ్మర సంఘం జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి నిమ్మనగోటి వెంకన్న, మండల అధ్యక్షులు మిడిదొడ్డి రాజు, పట్టణ శాఖ అధ్యక్షులు



రాధారపు దేవయ్య, మండల కమిటీ సభ్యులు బొడ్డుపల్లి శంకర్, బొడ్డుపల్లి వెంకటేష్, రాధారపు యాదగిరి, మిడిదొడ్డి లింగస్వామి, కొడిమాల చిరంజీవి, చేతరాజు సత్తయ్య, సిలువేరు పరమేశ్ , పోతుగంటి యాదయ్య , కొడిమాల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రమ్మ మృతి పార్టీకి తీరనిలోటు



**నూతనకల్.. ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):**

సైరెడ్డిసావిత్రమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు గురువారం మండల పరిధిలోని వెంకీ పల్లి గ్రామంలోని వారి నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ ప్రత్యేక పర్యాటక హబ్‌గా అభివృద్ధి

## ప్రకృతి,ఆధ్యాత్మిక,వారసత్వ సంపదల సమ్మేళనంగా

## నల్గొండ జిల్లా

## అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ

## రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ వెల్లడి

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

నాగార్జున సాగర్ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ ప్రత్యేక పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వంసమగ్ర కార్యాచరణను చేపట్టిందని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తెలిపారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో టూరిజం,ఆర్కియాలజీ,రెవెన్యూ,అటవీ శాఖ అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా



అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి,ఆధ్యాత్మిక, వారసత్వ,జానపద సంపదలకు నల్గొండ జిల్లా నిలయమని కొనియాడారు,జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అన్ని శాఖల సమన్వయంతో డేటా సేకరణ ప్రారంభమైందని తెలిపారు బుద్ధవనం పానగల్ ఛాయా సోమేశ్వర,పచ్చల సోమేశ్వర,దేవాలయాలు,దేవరకొండ కోట,ఫణిగిరి బౌద్ధ స్థలం,చాకలిగుట్టు ద్వీపం,నక్కలగండి ప్రాజెక్ట్,నందికొండ ద్వీపంలోని ఏలేశ్వర ఆలయం,పొగిళ్ల జలపాతాలు,గాజుబేడ గుహలు పర్యాట కేంద్రాలుగా,దేవాలయ ఆచారాలు యాత్రికుల,సంప్రదాయాలు,బ్రహ్మోత్సవాలు,మహాశివరాత్రి,బతుకమ్మ, బోనాలు వంటి పండుగల సందర్భంగా వచ్చే రద్దీపై వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. జాతరలు,వారాంతపు మార్కెట్లు,ఒగ్గుకథ, తోలుబొమ్మలాట వంటి జానపద కళారూపాలను పర్యాటకాభివృద్ధికి అనుసంధానం చేయనున్నామని తెలిపారు. సాంప్రదాయ తెలంగాణ వంటకాలు,ప్రసాద సౌకర్యాలు,హోటళ్లు,లాడ్జీలు,హోమ్‌స్టేలు వంటి వసతి వివరాలు కూడా నమోదు చేయనున్నట్లు తెలిపారు,ప్రజా మరుగుదొడ్లు,తాగునీరు,పార్కింగ్, పాదచారుల మార్గాలు,ఘన వ్యర్థాల నిర్వహణ,నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలపై సమీక్ష జరిగింది.పర్యాటక రంగం ద్వారా స్థానిక ఉపాధి అవకాశాలు పెంపొందించడం,విక్రేతలకు అవకాశాలు కల్పించడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు.పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ అటవీ సరిహద్దులు,ఎకో-టూరిజం సామర్థ్యం, కృష్ణా నదీ పరివాహక ప్రాంత రక్షణకు మార్గదర్శకాలు రూపొందించనున్నట్లు అధికారులు తెలిపారు,నాగార్జున సాగర్‌ను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే సమగ్ర పర్యాటక కేంద్రముగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు,ఈ సమావేశంలో రాఘవేంద్ర మాస్టర్ బుద్ధిష్ట్ సర్క్యూట్ టూరిజం కన్సలెంట్ ఓం ప్రకాష్,ఏఎస్పీ రమేష్,ఆర్డీవోలు అశోక్ రెడ్డి,శ్రీదేవి,రమణారెడ్డి,జిల్లా యువజన,టూరిజం,క్రీడల అధికారి అక్బర్ అలీ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బుచ్చయ్య దశదినకర్మకు హాజరైన మండల నాయకులు..



నూతనకల్.. ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న తండ్రి బుచ్చయ్య దశదినకర్మకు గురువారం మండల నాయకులు హాజరై బుచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్,సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, నాయకులు కొచ్చర్ల బాబు,రేసు వెంకటేశ్వర్లు,బత్తుల విద్యాసాగర్, కనకటి మహేష్,శ్రీనివాస్,రాము, మండలంలోని ఆయా గ్రామాల వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో కీలక తీర్మానం

**ఆలేరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కదిరేణిగూడెం గ్రామంలో సర్పంచ్ జెట్ట లత ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో పలు కీలక తీర్మానాలు ఆమోదించారు. గ్రామ పంచాయతీ భవనం మరియు మహిళా శక్తి భవనం నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలని నిర్ణయించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేయనున్నట్లు పాలకసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఎంఈఓ రఘురాం రెడ్డి, హెచ్ఎం బాలగంగాధర్ రెడ్డి, జీపీఓ స్వామి, పాల్గొన్నారు.



# ఘనంగా నల్లగొండలోని మెడికల్ కళాశాల వార్షికోత్సవం











### ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

### మెడికల్ కళాశాలలో బెస్ట్ కళాశాలగా నల్గొండ మెడికల్ కళాశాల

### మెడికల్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రెండు బస్సులు

### రాష్ట్ర రోడ్లు ,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో మొత్తం 35 మెడికల్ కళాశాలలో ఉంటే అందులో బెస్ట్ కళాశాలగా నల్గొండ మెడికల్ కళాశాలను అభివృద్ధి చేశాం అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తాను మంత్రి అయినప్పుడు మెడికల్ కళాశాల స్లాబ్ లెవెల్ వరకు ఆగిపోతే వెంటనే వెంటనే 85 కోట్లు కేటాయించి పూర్తి చేయించి ప్రారంభించడం జరిగింది . అలాగే మెడికల్ కళాశాలలో మొత్తం 350 మంది విద్యార్థులు ఉండగా కళాశాలకు ఆటోలో వచ్చి పోతూ ఇబ్బందులకు గురవుతున్నారు.కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రెండు బస్సులు తీసుకొని నెలలోనే ప్రారంభిస్తాం. కళాశాల చదివే వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఏ సమస్య ఉన్న తన దృష్టికి లేదా మేయర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు.వారికి ఎలాంటి సమస్య ఉన్న అండగా ఉంటామని తెలిపారు. మెడికల్ కళాశాల విద్యార్థులు తమ కోర్సు పూర్తి చేసిన తర్వాత మానవత్వంతో వైద్యం అందించాలని సూచించారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మోడల్ సిటీగా చేస్తామని స్పష్టం చేశారు.

# మున్సిపల్ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన బాలమణి భాస్కర్



**ఆలేరు ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పురపాలక సంఘం చైర్పర్సన్ గా పదవి బాధ్యతలు బీజాన బాలమణి భాస్కర్ గురువారం చేపట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, తేజ, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్‌లో గుండాల కానిస్టేబుల్ ప్రతిభ




**గుండాల, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 4వ పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ కమ్మంపాటి ప్రశాంత్ గౌడ్ విశేష ప్రతిభ కనబరిచారు. సైబరాబాద్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడా పోటీల్లో ఆయన జూడో విభాగంలో రజత పతకం, రెజ్లింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించి మండలానికి గౌరవం తీసుకొచ్చారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో ఒక రజతం, ఒక కాంస్య పతకం సాధించడం విశేషమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్, ఎస్ఐ తేజం రెడ్డి మరియు సహచర సిబ్బంది ప్రశాంత్ గౌడ్‌ను అభినందించారు. పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తూ క్రీడా రంగంలోనూ ప్రతిభ చాటడం అభినందనీయమని, యువ పోలీసులకు ఇది ఆదర్శమని వారు పేర్కొన్నారు.




# అభయాంజనేయ స్వామి ఆలయం పున:నిర్మాణం పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్

**మఠంపల్లి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామంలో పురాతనమైన అభయ ఆంజనేయ స్వామి ఆలయం పున: నిర్మాణంలో భాగంగా ఈరోజు ఆలయ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్,స్థానిక సర్పంచ్ భూక్యా రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రింది తండ సర్పంచ్ మాలోతు జ్యోతి శ్రీనివాస్ నాయక్,ఉప సర్పంచ్లు బానోతు రాంబాయి నాగు నాయక్, భూక్యా నాగు నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు భీముడు నాయక్,తులసీరాం నాయక్, వార్డు సభ్యులు భూక్యా గోవర్ధన్ నాయక్,బానోతు నాగార్జున,యూత్ కాంగ్రెస్ నాయకుడు బాణోతు సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్యా శ్రీను, భూక్యా లోకానాదం,భూక్యా స్వామి నాయక్,మాజీ వార్డ్ మెంబర్ భానోత్ నరసింహ,మాలోతు నాగేశ్వరరావు,మాలోతు భజ్య తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# మునగాలలో రాజకీయ సంస్కరణకు నాంది -- శాంతి, అభివృద్ధికి ఉత్తమ్ పిలుపు

మునగాల, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):-

ఎం.డి.ఆర్ ప్లాన్ నిధుల నుండి సుమారు 4.7 కిలోమీటర్ల మేర, పదికోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రహదారిని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఇందులో మునగాల మండల కేంద్రంలో 700 మీటర్ల సీసీ రోడ్డుతో పాటు గణపవరం గ్రామంలో 700 మీటర్ల సీసీ రహదారి నిర్మాణం చేపట్టడం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారనుంది. ఈ రహదారి గణపవరం నుండి కీతవారిగూడెం వరకు విస్తరించి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే కాకుండా వ్యవసాయ మరియు వాణిజ్య కార్యకలాపాలకు ఊతమివ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గంలోని మునగాల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు సహకారం నిరంతరం ఉంటుందని స్పష్టం చేశారు. ఎంపీగా ఉన్న సమయంలో ఇదే రహదారి అభివృద్ధికి సుమారు 20 కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి అనేది ఒక్కరోజులో జరిగేది కాదని, దానికి దీర్ఘకాలిక దృష్టి, పట్టుదల, రాజకీయ సంకల్పం అవసరమని పేర్కొన్నారు. గతంలో మునగాల మండలంలో అనేక రకాల గొడవలతో రాజకీయాలు నడిచాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాంటి విభేదాలు ప్రజల అభివృద్ధిని దెబ్బతీస్తాయని, రాజకీయాలు వ్యక్తిగత వైరం కోసం కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం జరగాలని సూచించారు. ఇకపై శాంతియుత వాతావరణంలో, పరస్పర గౌరవంతో రాజకీయాలు కొనసాగాలని పిలుపునిచ్చారు. అభివృద్ధే అసలైన రాజకీయమని, పార్టీ భేదాలు పక్కనబెట్టి మండల అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. మునగాల మండలంలో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం పెరుగుతుందని, రహదారుల మెరుగుదలతో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాలకు ప్రత్యక్ష లాభాలు చేకూరతాయని విశ్లేషించారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులను తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ పూరి తిరుపతమ్మ సుధీర్, మునగాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, ఎలక నరేందర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, గణపవరం గ్రామ సర్పంచ్ మట్టయ్య, పనస శంకర్, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, పోటు అశోక్, మాతంగి బసవయ్య,కొమ్ము ఎదరావ్, చింతకాయల ఉపేందర్, చందా చంద్రయ్య, ఎర్ర వెంకటరెడ్డి, కాసర్ల వెంకట్, గందు అంజయ్య, సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు, వెంకటేశ్వర్లు బెజవాడ, ఆర్డీవో సూర్యనారాయణ, ఆర్ అండ్ బి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నిర్ణీత గడువులోగా అన్ని రోడ్లు పూర్తి కావాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## నల్గొండలో రోడ్ల పనుల పురోగతి పై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష





నల్గొండ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లాలో జరుగుతున్న రహదారులు మరియు వంతెనల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయం ఇందిరాభవన్లో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధారం, అప్పాజిపేట, బ్రాహ్మణవెల్లంల రహదారి పనుల పురోగతిని పరిశీలించి, రెండు నెలల్లోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు.సోమనవాగుపై నిర్మాణంలో ఉన్న పగిడిమర్రి వంతెన పనులను మూడు నెలల్లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు.కనగల్ జంక్షన్ నుంచి కనగల్ గ్రామం వరకు నాలుగు లేన్ల రహదారి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. కనగల్,తిమ్మన్నగూడెం రహదారి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.మామిడాల, గోదోరిగూడెం, ఎల్లమ్మగూడెం గ్రామాల రహదారి పనులపై కూడా సమీక్ష జరిపి, మామిడాలలో సీసీ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని స్పష్టంగా పేర్కొన్నారు.నార్కెట్పల్లి ,మంద్ర రహదారి పనులను వెంటనే ప్రారంభించాలంటూ సంబంధిత కాంట్రాక్టర్కు కఠిన ఆదేశాలు జారీ చేశారు.వైటీపీఎస్ రహదారి పనుల పురోగతిని నల్గొండ సూపరింటెండింగ్ ఇంజనీర్తో కలిసి మంత్రి సమీక్షించారు. జిల్లాలో రహదారి అనుసంధానం మెరుగుపడితేనే అభివృద్ధి సాధ్యమని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. నిర్ణయించిన గడువుల్లో పనులు పూర్తికాకపోతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.సమావేశంలో ఆర్డీవో అశోక్ రెడ్డి,ఆర్డబీ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం.....కమనీయం....శ్రీశ్రీ శ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి కళ్యాణం

## స్వామివారికి పట్టు వస్త్రాల అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

## భక్తుల గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణాలు



చిట్యాల ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం నాడు స్వామివారి కల్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణలు మేళ తాళాల మధ్య అశేష భక్తజన సమక్షంలో స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుక అధ్యంతం అద్భుతంగా జరిగింది. పట్టు వస్త్రాలు అలంకరించుకున్న దేవతామూర్తులు కళ్యాణ తంతును కనులారా వీక్షించేందుకు మండలంలోని గ్రామాల నుంచి కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వందలాదిమందిగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణాలు గోవింద నామస్మరణతో మారుమోగాయి. ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో కలిగించాలని భగవంతుని ప్రార్థించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షణకు దోహదపడతాయని అని అన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.పోలీసు వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ ఓర్సు రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, మార్కెట్ చైర్మన్ నర్ర వినోదమోహన్ రెడ్డి సుంకనపల్లి,చిన్న కాపర్తి,ఆరెగూడెం గ్రామాల సర్పంచులు ఆవుల సునీత యాదయ్య, ఆవుల సుందర్, నాగంపల్లి శ్యామ్, ఆలయ కమిటీ డైరెక్టర్లు ఏర్పుల యాదమ్మ నరసింహ, చలమల మసూద్ రెడ్డి,జిల్లా నరసింహ, ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు కురు యాదయ్య, అరగంటి పూజా నరేష్, సాగర్ల నవ్య శ్రీ నాగరాజు, మర్రి హరీష్ రెడ్డి, తెలుసూరి నరసింహ, జిల్లా ప్రశాంత్ నాయకులు భక్తులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా రేపాల శ్రీ లక్ష్మీనరసింహ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



మునగాల ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):-

మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వందల సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతున్న ఈ ఉత్సవాలు ప్రాంతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. బ్రహ్మోత్సవాల భాగంగా గురువారం తెల్లవారుజామున నడిగూడెం మండలంలోని సిరిపురం గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుండి స్వామివారిని రేపాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పల్లకిలో ఘనంగా రేపాల గ్రామానికి తీసుకొచ్చారు. స్వామివారి రాక సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి ఇంటి ముందు పచ్చని మామిడాకుల తోరణాలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు. డోలు, సన్నాయి మేళాలు, భజన బృందాల నాదం, అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారి పల్లకి గ్రామ వీధుల్లో విహరించగా భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారికి పాలకాయలు కొట్టి, పూలదండలు సమర్పించి, మంగళహారతులు ఇచ్చి తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తుల గోషలతో గ్రామమంతా ఆధ్యాత్మిక ఆనందంతో మునిగిపోయింది. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు తాగునీరు, ప్రసాదాలు, కూర్చోవడానికి ఏర్పాట్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సారిక చిన్నరామయ్య మరియు కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత వాతావరణం నెలకొనాలని వారు ఆకాంక్షించారు. స్వామివారి రాకతో రేపాల గ్రామం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడుతూ పండుగ శోభను సంతరించుకుంది.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

హాలియా,ఫిబ్రవరి26(ప్రజా జ్యోతి)

ఈనెల 27 న (నేడు) అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హాలియా పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని లైసెన్స్ డ్రైవర్లకు ఉచితంగా కంటి వైద్య శిబిరమును పట్టణములోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేస్తున్నట్లు హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ గురువారం ప్రకటనలో తెలిపారు.సర్కిల్ పరిధిలోని ఆటో డ్రైవర్లు స్కూల్ బస్ డ్రైవర్లు ట్రాక్టర్ డ్రైవర్లు లారీ డ్రైవర్లకు ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన సీనియర్ కంటి వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు వారికి ఉచితంగా మందులు కళ్లద్దాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.గ్రామ సర్పంచులు వార్డు మెంబర్లు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ లు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఘనంగా పి ఎ సి ఎస్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు





## శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు

నల్గొండ టౌన్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి)

నల్లగొండ ఏ సి ఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు పుట్టినరోజు సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా బుర్రి శ్రీనివాస్ రెడ్డితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు ఆలకుంట్ల నాగరత్నం రాజుకు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటర్ పరీక్షకు 17 నిముషాలు ఆలస్యం

## పరీక్షా కేంద్రానికి అనుమతించని అధికారులు

## కన్నీరు పెట్టుకున్న విద్యార్థిని శరణ్య

రాజన్నసిరిసిల్ల,

ఎగ్జామ్ సెంటర్‌కు ఆలస్యంగా రావడంతో ఇంటర్ విద్యార్థినిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. తన తండ్రి డ్రాప్ చేస్తాడేమోనని ఎదురుచూసి చూసి, చివరకు ఆర్టీసీ బస్సులో రావడంతో ఎగ్జామినేషన్ సెంటర్‌కు 17 నిమిషాలు ఆలస్యంగా చేరుకుంది. ఈ క్రమంలో అధికారులు పరీక్షకు అనుమతించకపోవడంతో.. సెంటర్ గేటు వద్దనే విద్యార్థిని కన్నీళ్లు పెట్టుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గొల్లపల్లికి చెందిన పిట్ల శరణ్య గొల్లపల్లి-బొప్పాపూర్ రాచర్ల జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. బుధవారం ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్ ప్రారంభం కావడంతో తన తండ్రి ఎగ్జామ్ సెంటర్ ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర దించుతానని చెప్పాడు. అయితే, పని చూసుకుని టైమ్ వరకు వస్తానని వెళ్లిన తండ్రి ఎంత సేపటికీ రాకపోవడంతో.. ఎగ్జామ్‌కు లేటవుతుందని గాబరాగాబరాగా బస్టాండ్‌కు వెళ్లింది. అక్కడ ఆర్టీసీ బస్సు ఎక్కి ఎగ్జామినేషన్ సెంటర్‌కు చేరుకుంది. కానీ అప్పటికే 9.05 గంటలు దాటిపోవడంతో అధికారులు శరణ్యను ఎగ్జామ్ సెంటర్2లోనికి అనుమతించలేదు. దీనిపై శరణ్య కాలేజీ సిబ్బందిని, ఉన్నతాధికారులను సంప్రదించింది. ఈ క్రమంలో తహశీల్దార్ సుజాత ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకుని, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో శరణ్య 17 నిమిషాలు ఆలస్యంగా ఎగ్జామ్ సెంటర్ వద్దకు వచ్చినట్లుగా అధికారులు నిర్ధారించారు. దీంతో ఆమెను పరీక్షకు అనుమతించలేదు. తమ భవిష్యత్‌కు సంబంధించిన పరీక్షలు రాసేటప్పుడు కచ్చితంగా సమయపాలన పాటించాలని తహశీల్దార్ సూచించారు.

# హెరిటేజ్‌కు విఎస్ఆర్ ఏవియేషన్‌కు ఏం సంబంధం

## జగన్ చేసే ఆరోపణలకు సమాధానం చెప్పాలా

## బొత్స దృష్టిలో గజదొంగ అంటే జగనా

## మీడియా చాట్‌లో లోకేశ్

అమరావతి,

బాబాయ్‌ని చంపి కత్తి తమ చేతిలో పెట్టినట్లే.. వీఎస్ఆర్ ఏవియేషన్ విషయంలో వైకాపా ఆరోపణలు ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. మీడియా ప్రతినిధులతో మంత్రి లోకేశ్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. హెరిటేజ్‌కు.. వీఎస్ఆర్ ఏవియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదు. హెరిటేజ్ ఫిన్ లీస్ అనేది 1996లో స్థాపించిన సంస్థ. అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద వీఎస్ఆర్ ఏవియేషన్ ఫైనాన్స్ తీసుకుంది. ఆరోజు మేము అధికారంలోకి వస్తామని, మా ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని కలగన్నామా? అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని.. అది ప్రమాదానికి గురవుతుందని ఊహించామా?. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకు నేను ఎందుకు సమాధానం చెప్పాలి? క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకు దీటైన సమాధానం చెబుతాం. వీఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు అందిస్తా అని లోకేశ్ అన్నారు. చిల్లర దొంగలను పట్టుకుని గజదొంగలను వదిలేస్తున్నారన్న బొత్స వ్యాఖ్యలపై కూడా లోకేశ్ స్పందించారు. జగన్ గజ దొంగ అని బొత్స చెబుతున్నారా.. జగన్‌ను పట్టుకోవాలని చెబుతున్నారా..? అని ప్రశ్నించారు. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తానెందుకు సమాధానం చెప్పాలి..? అని నిలదీశారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరమున్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం తాము చెబుతామని పేర్కొన్నారు. జగన్‌ను పట్టుకోమని ఆయన చెబుతున్నారా? అని నిలదీశారు. సిట్ అధికారుల విచారణలో తేలిందంతా అదే కదా అని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో తమపై ఆరుకు పైగా కేసులు పెట్టారని.. ఫైబర్‌నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్డు, లిక్కర్, ఇసుక, అసైన్‌మెంట్ భూములపై కేసులు పెట్టారని తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం పొందాలని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంత్రులకు అయితే గవర్నర్.. ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీ స్పీకర్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. గవర్నర్‌కు ఆధారాలు ఎందుకు చూపలేదని, ఒక్క ఆధారమైన చూపారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ హయాంలో పెట్టినవన్నీ తప్పుడు కేసులేనని ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యేకు ఓ యూనివర్సిటీ పెట్టామని, రెసిడెన్షియల్ క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు. రెండు రోజుల పాటు వారంతా పార్టీ కార్యాలయంలోనే ఓరియెంటేషన్ క్లాస్‌లో ఉండాలని సూచించారు. ఈ ఒరియేనీటేషన్‌కి ప్రిన్సిపాల్ సీఎం చంద్రబాబు అని ప్రస్తావించారు. తాము అంతా విద్యార్థులమేనని.. ఎమ్మెల్యేలు, ఎంపీలతో జరిగే సమావేశాలు.. రాజకీయాలకు అతీతమని... ఫ్యామిలీ కాన్సెప్ట్‌లోనే ఇది జరుగుతుందని వివరించారు. ఈ భేటీలో రాజకీయ ప్రస్తావన లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.